సూర్య
www.suryaa.com
# ప్రజ్ఞ
suryaapragnamagazine@gmail.com
బుధవారం 18 ఫిబ్రవరి 2026 పేజీలు 8





భారతదేశ చరిత్ర



# ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ 2026-27

English Literature

పాలిటి




కరెంట్ అఫైర్స్

ప్రజ్ఞ సంచిక కోసం
క్యూఆర్ కోడ్
స్కాన్ చేయండి




జాగ్రఫీ

APPSC,TGPSC JL/DL/Group 2 General Studies

# మధ్యయుగ భారతదేశ చరిత్ర

## Concept based Questions

1. వాస్తవంగా చూస్తే మహాభారత రచన చేసిన వారిలో ఎవరి రచనాక్రమం వల్ల మహాభారత రచన పూర్తయింది?
   1. నన్నయ్య 2. తిక్కన్న
   3. ఎర్రన 4. నారాయణభట్టు
2. చిత్రమాయి దాయాదిపోరు ఏ రాజ్యంలో కనపడుతుంది?
   1. పల్లవులు 2. చోళులు
   3. చాళుక్యులు 4. రాష్ట్ర కూటులు
3. శ్రీ విజయ రాజ్యం అనగా ఏది?
   1. జావా, సుమిత్ర, ఇండోనేషియా, మాలయా
   2. సుమిత్ర-మలయా
   3. జావా
   4. ఇండోనేషియా
4. పోలాసూరవ శైవ దేవాలయం ఏ పట్టణానికి సమీపాన నిర్మితమైనది?
   1. కొలంబో 2. భట్టికోలాప్
   3. అనురాధాపురం 4. రామేశ్వరం
5. కంబోడియా రాజఖ్మేర్‌తో సంబంధాలు నెరిపినది?
   1. పల్లవులు 2. చోళులు
   3. వేంగి చాళుక్యులు
   4. వేంగి చాళుక్యులు-చోళులు
6. ఈ క్రింది దక్షిణాది రాజ వంశాలతో వీరికి ఎవరితో సంబంధాలున్నాయి?
   1. పల్లవులు-అరబ్బులతో
   2. పాండ్యులకు-అరబ్బులతో
   3. పాండ్యులకు-అరబ్బులతో & తుగ్లక్‌లతో
   4. పాండ్యులకు అరబ్బులతో, ఖిల్జీలతో మరియు తుగ్లక్‌లతో
7. దక్షిణాది రాజ వంశాలలో తరచుగా కన్పించే తరట్లకాలు ఎవరు?
   1. నేరస్థులు 2. మత్స్యకారులు
   3. శాంతిభద్రతల అధికారులు 4. వీరెవరూ కాదు.
8. గద్య శాసనాలలో ఒకటైన కందుకూరు శాసనంలో ఏ శైలిలో లిఖించబడినది?
   1. సీసం 2. తేటగీతి
   3. ఆటవెలది 4. చంపకమాల
9. వాతాపి కోటను నిర్మించినది ఎవరు?
   1. ఒకటో కీర్తివర్మ 2. రెండో కీర్తివర్మ
   3. ఒకటో పులకేశి 4. రెండో పులకేశి
10. చైనా యాత్రికుడు హుయన్‌త్సాంగ్ ఈ రాజ్యాన్ని దర్శించి ఉండలేదు?
   1. పల్లవులు 2. బాదామి చాళుక్యులు
   3. పాండ్యులు 4. చోళులు
11. 765 ఎ.డి.లో జరిగిన పెన్నాగండం యుద్ధం ఎవరెవరి మధ్య జరిగింది?
   1. చోళ-చాళుక్యులు
   2. పల్లవ-పాండ్య 3. చోళ-పల్లవులు
   4. చోళ-రాష్ట్రకూటులు
12. కోరక్తై, కాయిల్ ఒడరేవులను వర్తకావసరాల కోసం విరివిగా ఉపయోగించినది ఎవరు?
   1. చోళులు 2. పల్లవులు
   3. పాండ్యులు 4. రాష్ట్రకూటులు
13. ఈ క్రింది దక్షిణాది చక్రవర్తులలో నిశితంగా పరిశీలిస్తే జైనాన్ని అత్యధికంగా ఏ రాజులు పోషించారు?
   1. రాష్ట్రకూటులు 2. బాదామి చాళుక్యులు
   3. కళ్యాణి చాళుక్యులు
   4. వేంగి చాళుక్యులు
14. ముత్తుకూరు యుద్ధం వల్ల బలహీనపడిన వంశం ఏది?
   1. పాండ్యులు 2. చోళులు
   3. కాకతీయులు 4. కళ్యాణి చాళుక్యులు
15. కళ్యాణి చాళుక్యులతో కయ్యం,వియ్యంతో ఏ మాత్రం సంబంధం లేని, సమకాలీనం కాని వంశం ఏది?
   1. పల్లవులు 2. రాష్ట్రకూటులు
   3. కాలచూరివంశం 4. చోళులు
16. చోళరాజు చేత అణచివేతకు గురై చివరకు శివ నామస్మరణ చేస్తూ తుంగభద్రానదిలో తనువు చాలించిన రాజెవరు?
   1. ఒకటో సోమేశ్వర
   2. రెండో సోమేశ్వర




   3. మూడో సోమేశ్వర
   4. నాలుగో సోమేశ్వర
17. రెండో ప్రోలరాజు స్వతంత్ర కాకతీ రాజ్యాన్ని స్థాపించక ముందు కళ్యాణి చాళుక్యుల రాజైన మూడో తైలపుడి వద్ద నిర్వహించిన పదవి ఏది?
   1. సైనికుడు 2. గూఢాచారి
   3. రాయబారి 4. సామంతుడు
18. శ్రీపురంబీయ యుద్ధంలో పాల్గొనని రాజు ఎవరు?
   1. అపరజితవర్మ 2. గుణవర్మ
   3. నృపతుంగవర్మ 4. ఆదిత్యవర్మ
19. ఈ క్రింది వానిలో భిన్నమైనది ఏది?
   1. శ్రీపురంబీయ 2. పల్లాల యుద్ధం
   3. తక్కోల యుద్ధం 4. నర్మదానదియుద్ధం
20. మస్కి యుద్ధం ఎవరెవరికి మధ్య జరిగింది?
   1. కళ్యాణి చాళుక్యులకు, చోళులకు
   2. కళ్యాణి చాళుక్యులకు, చేరలకు
   3. కళ్యాణి చాళుక్యులకు, చాళుక్యులకు (వేంగి)
   4. పల్లవులకు, చోళులకు
21. ధారవర్ష ఇది ఏ రాష్ట్ర కూటరాజుకు చెందిన బిరుదు?
   1. పల్లవులు 2. రాష్ట్రకూటులు
   3. చోళులు 4. వేంగిచాళుక్యులు
22. ఈ క్రింది వానిలో ఎవరి మాతృభాష కన్నడం?
   1. పల్లవులు 2. రాష్ట్రకూటులు
   3. చోళులు 4. వేంగిచాళుక్యులు
23. ఎంతో పేరుగాంచిన పండరీపూర్ పాండురంగ భక్తికి నిదర్శనం కాగా, ఈపుణ్యక్షేత్రం ఎవరికాలంలో ప్రాచుర్యం పొందింది?
   1. చోళులు 2. కళ్యాణి చాళుక్యులు
   3. రాష్ట్రకూటులు 4. పల్లవులు
24. కరీంనగర్ జిల్లా వేములవాడ చాళుక్యులు ఎవరికి ప్రధానంగా సామంతులు?
   1. కళ్యాణి చాళుక్యులు
   2. రాష్ట్రకూటులు
   3. చోళులు 4. పల్లవులు
25. అక్కమహాదేవి ఏ దక్షిణాది రాజవంశం వద్ద కవయిత్రిగా కొనసాగారు?
   1. రాష్ట్రకూటులు 2. కళ్యాణీ చాళుక్యులు
   3. చోళులు 4. పల్లవులు
26. ఈ క్రింది వారిలో వీరశైవ బసవడికి సమకాలికుడైన తెలంగాణ శైవకవి ఎవరు?
   1. జగన్నాధ పండిత్ 2. మల్లికార్జున
   3. విశ్వేశ్వర శంభు 4. కాశీవిలాస్
27. విజ్ఞానేశ్వరుడి మితాక్షర వ్యాఖ్యానం ప్రధానంగా
   1. పాలనా గ్రంథం 2. ధర్మగ్రంథం
   3. సాంఘిక స్థితుల గ్రంథం 4. ఇవేవీకావు
28. కుమారిల భట్టు ప్రచారంతో హిందూ మతాభిమానం అధికమైన జైనం క్షీణించింది. ఈ వ్యాఖ్యానం ఏ దక్షిణాది రాజవంశానికి చెందింది?
   1. పశ్చిమ చాళుక్యులు
   2. వేంగి చాళుక్యులు
   3. కళ్యాణి చాళుక్యులు
   4. చోళులు
29. గణితసార సంగ్రహాన్ని రచించిన పావులూరి మల్లన ఎవరి ఆస్థాన కవి?
   1. రాజరాజు 2. రాజరాజ నరేంద్ర
   3. అధిరాజేంద్ర 4. రాజరాజు-1
30. సెలోత్తి ఒక?
   1. సైనికదళం 2. కళాశాల వసతి గృహాలు
   3. గుఢాచారి దళం 4. వేశ్యల గృహాలు
31. సంగం కాలంనాటి తుదియం, పణం, పరియన్, కదంబన్ అనే విభజన రాసివున్న గ్రంథం?
   1. పురానామర్ 2. పురువార్
   3. పురబిన్ 4. పురందర్
32. మాణిక్య నాశిగర్ పల్లవుల కాలంలో ఒక
   1. నీటిపన్ను 2. కవి
   3. ఉప్పుపన్ను 4. వర్తక సమాఖ్య
33. వృషభం వీరి రాజలాంఛనం?
   1. పల్లవులు 2. రాష్ట్ర కూటులు
   3. చోళులు 4. చాళుక్యులు
34. పల్లవుల కాలంలో సంజరంతకులు అనగా ఎవరు?
   1. గూఢాచారి దళం 2. సైనికులు
   3. రాయబారులు 4. కవులు
35. పల్లవ చరిత్రను తెలిపే ముఖ్య ఘట్టాల చిత్రాలు ఏ దేవాలయంపై చెక్కబడి ఉన్నాయి?
   1. కంచి కైలాసనాథ దేవాలయం
   2. జగన్నాథాలయము
   3. తీర దేవాలయము
   4. వైకుంఠ పెరుమాళ్ దేవాలయం
36. ఈ క్రింది జతలలో సరికానిది?
   1. పల్లవులు-వృషభం
   2. కాకతీయులు-వరాహం
   3. శాలంకాయనులు-నంది
   4. కళ్యాణి చాళుక్యులు-గరుడ
37. అయ్యవోలు జైనదేవాలయాన్ని నిర్మించింది?
   1. రవికీర్తి 2. కీర్తివర్మ
   3. కీర్తిచంద్ర 4. పులకేశి
38. ప్రభుత్వానికి ప్రజలు వైశాఖ మాసంలో, శ్రేణులు కార్తీకమాసంలో పన్నులు చెల్లించాలి. ఇది ఏ దక్షిణాది వంశానికి నియమం?
   1. రాష్ట్రకూటులు
   2. బాదామి చాళుక్యులు
   3. వేంగి చాళుక్యులు
   4. పల్లవులు
39. హుయాన్‌త్సాంగ్ చేత తలోపిచగా అని పిలవబడిన భారతీయ ప్రాంతం?
   1. తూర్పు భారత్ 2. పడమటి భారత్
   3. దక్కన్ భారత్ 4. ఉత్తర భారత్
40. తొండై మండలంలో ప్రధానంగా కనబడే రాజ్యం ఏది?
   1. చోళ రాజ్యం 2. పాండ్యరాజ్యం
   3. పల్లవ రాజ్యం 4. చేర రాజ్యం
41. ప్రొఫెసర్ గ్రూసెట్ తో సంబంధం కల అంశం?
   1. శిల్పం 2. చిత్రం
   3. నాట్యం 4. యుద్ధం

## పల్లవ చరిత్రను తెలిపే చిత్రాలు ఏ దేవాలయంపై చెక్కబడి ఉన్నాయి?

**జవాబులు :**

1)3, 2)1, 3)2, 4)3, 5)4, 6)4, 7)3, 8)1, 9)3, 10)4, 11)2, 12)3, 13)1, 14)3, 15)1, 16)1, 17)4, 18)4, 19)4, 20)1, 21)2, 22)2, 23)3, 24)2, 25)2, 26)2, 27)2, 28)2, 29)2, 30)2, 31)1, 32)2, 33)1, 34)4, 35)4, 36)4, 37)1, 38)2, 39)2, 40)3, 41)1



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238



# ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ 2026-27

**ఆంధ్రప్రదేశ్ దీర్ఘకాలిక అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని స్వర్ణాంధ్రప్రదేశ్-2047 దిశగా ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అమరావతిలోని అసెంబ్లీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.3,32,205 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రాష్ట్ర పునర్నిర్మాణం ధ్యేయంగా వ్యవసాయ రంగానికి వెన్నుదన్నుగా నిలుస్తూ ఈ బడ్జెట్‌లో అభివృద్ధి, సంక్షేమాలకు సమ ప్రాధాన్యత కల్పించారు. సంక్షేమ పథకాలు, విద్య, ఆర్థిక వ్యవస్థ, సాంకేతిక, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించారు.**

ఏపీ బడ్జెట్ 2026-27 ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రూ.3,32,205 కోట్లతో అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో ఈ బడ్జెట్ ప్రతి పాదించిన ఈ బడ్జెట్‌లో కీలక రంగాలకు కేటాయింపులు భారీగా పెంచారు. ప్రధానంగా విద్య, సంక్షేమం, వ్యవసాయం, రాజధాని నిర్మాణానికి ఈ కేటా యింపుల్లో పెద్దపీట వేశారు. పెట్టుబడి దారులకు అనుకూల వాతావరణం కల్పించామని, కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్ర స్థాయిలో సంక్షేమాన్ని అమలు చేయడమే లక్ష్యంగా బడ్జెట్ రూపొందించామని ఆర్థిక మంత్రి వివరించారు.

**శాఖల వారిగా బడ్జెట్ కేటాయింపు:**

వ్యవసాయ అనుబంధ రంగాలు రూ.13,598 కోట్లు
పంచాయతీరాజ్ శాఖ - రూ.22,942 కోట్లు
మున్సిపల్ శాఖ - రూ.14,539 కోట్లు
జల వనరుల శాఖ - రూ.18, 224 కోట్లు
పాఠశాల విద్యాశాఖ - రూ.32,308 కోట్లు
ఇంధన శాఖ - రూ.13,934 కోట్లు
సాంఘిక సంక్షేమ శాఖ - రూ.11,118 కోట్లు
కార్మిక శాఖ - రూ.735 కోట్లు
గృహ నిర్మాణ శాఖ - రూ.6357 కోట్లు
రోడ్లు, భవన నిర్మాణాల శాఖ - రూ.9,856 కోట్లు
హోం శాఖ - రూ.9,165
అన్నదాత సుఖీభవకు రూ.6,660 కోట్లు
పోలవరంకు రూ.6,105 కోట్లు
హాస్టళ్లు, గురుకులాలకు రూ.300 కోట్లు
రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు రూ.30,000 కోట్లు

**విద్యా రంగానికి అధిక ప్రాధాన్యం**

విద్యా రంగానికి 2026-27 బడ్జెట్‌లో ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చింది. మొత్తంగా విద్యా రంగానికి 34,875 కోట్లు కేటాయించింది. ఇది మొత్తం బడ్జెట్‌లో సుమారుగా 11 శాతం. పాఠశాల విద్యకు రూ.32,308 కోట్లు కేటాయించగా, ఇందులో రూ.1500 కోట్లు పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేస్తారు. ఉన్నత విద్యా శాఖకు రూ.2567 కోట్లు కేటాయించింది. యువతకు నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు పొందేలా తీర్చిదిద్దేందుకు, నైపుణ్యాభివృద్ధి- శిక్షణ శాఖకు రూ.1,232 కోట్లు కేటాయించింది. 1 నుంచి 12వ తరగతి విద్యార్థులకు ఏటా రూ.15వేలు ఇచ్చే తల్లికి వందనం పథకానికి రూ.9,668 కోట్లు కేటాయించింది. ఉన్నత విద్యలో ఫీజు రీయింబర్స్‌మెంట్, మెయింటెనెన్స్ ఫీజుల కింద రూ.3,836 కోట్లు, పాఠశాల విద్యలో సమగ్రశిక్ష విభాగానికి భోజనం పథకానికి రూ.2161 కోట్లు, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర(స్టూడెంట్ కిట్లు)కు రూ.654 కోట్లు కేటాయించింది.

**వ్యవసాయ బడ్జెట్**

వ్యవసాయ బడ్జెట్‌ను మంత్రి అచ్చెన్నాయుడు ప్రవేశ పెట్టారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందనీ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటేనే రాష్ట్రం ఆర్థికంగా సుభిక్షంగా ఉంటుందనీ అచ్చెన్నాయుడు అన్నారు. రైతును రాజుగా చేయడానికి రైతన్న మీ కోసం కార్యక్రమం తీసుకొచ్చారు.

**ముఖ్యాంశాలు...**


- ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ బడ్జెట్ రూ.53,752 కోట్లు
- దేశ వ్యవసాయ రంగంలో ఏపీ వాటా 10 శాతం.
- వ్యవసాయ రంగం వృద్ధి రేటు 7.83 శాతం.
- ధాన్యం సేకరణకు సంబంధించి రూ.1,674 కోట్ల బకాయిలు చెల్లింపు.
- భూసారాన్ని అంచనా వేయడానికి 6 లక్షల భూసార పరీక్ష పత్రాల అందజేత.
- 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంతో 18 లక్షల మంది రైతులకు విస్తరణ సేవలు.
- పెట్టుబడి రాయితీ కింద రూ.310 కోట్లు కేటాయింపు.
- వ్యవసాయ యాంత్రీకరణలో 50 శాతం రాయితీతో రూ.136 కోట్లు.
- 80 శాతం రాయితీ కింద రూ.90.4 కోట్లతో 1,130 డ్రోన్ కేంద్రాలు.
- పంటలను కాపాడేందుకు రైతులకు అన్నివిధాలుగా సాయం.,సాగునీటి సౌకర్యాల కల్పన, బిందు సేద్యంపై ప్రత్యేక దృష్టి.
- PM కిసాన్ పథకం కింద రూ.6,309 కోట్లు చెల్లింపు.
- 11 వ్యవసాయ పంటలను గ్రోత్ ఇంజిన్లుగా గుర్తించారు.
- నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రి టెక్, ఫుడ్ ప్రాసెసింగ్‌కు అధిక ప్రాధాన్యత
- ➤రాష్ట్ర బడ్జెట్‌లో దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యాన్ని 'ఇంద్ర ధనస్సు' పేరుతో అమలు చేస్తారు.

**గణనీయంగా తగ్గిన రెవెన్యూ లోటు..**

- ❄2025-26 రివైజ్డ్ అంచనాల ప్రకారం రెవెన్యూ లోటు రూ.41,118.36 కోట్లు
- ❄2026-27 బడ్జెట్ అంచనాల ప్రకారం రెవెన్యూ లోటు రూ.22, 002.50 కోట్లు
- ❄2025-26 రివైజ్డ్ అంచనాల ప్రకారం ద్రవ్య లోటు రూ.80,567.47 కోట్లు
- ❄2026-27 బడ్జెట్ అంచనాల ప్రకారం ద్రవ్య లోటు రూ.75,868.09 కోట్లు
- ❄11.75 శాతం వృద్ధి రేటు నమోదైంది. 2014-19 మధ్య కాలంలో వృద్ధి రేటు 13.5 శాతం, 2019-24 మధ్య కాలంలో 10.3 శాతం)

బడ్జెట్‌లో సంక్షేమం అభివృద్ధికి సమప్రాధాన్యం ఇచ్చా మని ప్రభుత్వం చెబుతుంటే ఎన్నికల హామీలకు నిధులు కేటాయింపులు చేయకుండా ప్రజలను మోసం చేశారని ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేశాయి. బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి ప్రస్తావనే లేకుండా నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందని, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు సరిపడా నిధులు కేటాయించలేదని, బడ్జెట్‌తో ఏ వర్గానికీ న్యాయం జరగదని ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేశాయి.

మొత్తం బడ్జెట్ పరిశీలిస్తే వ్యవసాయం, సంక్షేమ పథకాలు, విద్య, సాంకేతిక, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. బడ్జెట్‌లో విస్మరించిన నిరుద్యోగ భృతి, జాబ్ కేలండర్ వంటి వాటిపై దృష్టి సారించాలి.






## ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమగ్ర స్వరూపం

(అంకెలు రూ.కోట్లలో)

| వివరం | 2024-25 వాస్తవ గణాంకాలు | 2025-26 బడ్జెట్ అంచనాలు | 2025-26 సవరించిన అంచనాలు | 2026-27 బడ్జెట్ అంచనాలు |
|---|---|---|---|---|
| ఎ. ప్రారంభ నిల్వ | -67.16 | -67.16 | -31.03 | -31.03 |
| బి. రెవెన్యూ వసూళ్లు | 1,67,675.81 | 2,17,976.53 | 1,96,903.53 | 2,34,140.14 |
| 1. కేంద్ర పన్నుల్లో వాటా | 52,080.15 | 57,566.31 | 56,741.18 | 64,362.16 |
| 2. పన్ను ఆదాయం | 89,435.30 | 1,09,006.78 | 98,025.18 | 1,25,845.78 |
| 3. పన్నేతర ఆదాయం | 5,972.16 | 19,119.04 | 14,324.18 | 11,473.98 |
| 4. గ్రాంట్లు | 20,188.20 | 32,284.40 | 27,812.99 | 32,458.22 |
| సి. మూలధన వసూళ్లు | 1,04,646.40 | 1,04,382.80 | 1,03,631.14 | 98,065.20 |
| 5. బహిరంగ మార్కెట్ రుణాలు | 78,205.06 | 80,456.50 | 79,456.00 | 76,182.00 |
| 6. ఫ్లోటింగ్ డెట్ (గ్రాస్) | 13,419.30 | 0.00 | 0.00 | 0.00 |
| 7. కేంద్ర ప్రభుత్వం నుంచి రుణాలు | 8,868.21 | 21,700.00 | 20,929.42 | 19,133.41 |
| 8. ఇతర రుణాలు | 700.00 | 1,500.00 | 2,496.30 | 2,000.00 |
| 9. డిపాజిట్లు, లావాదేవీలు (నికరం) | 3,008.82 | 700.56 | 700.97 | 700.00 |
| 10. రుణాలు, అడ్వాన్సులు | 96.19 | 25.74 | 48.45 | 49.79 |
| 11. ఇతర వసూళ్లు | 349.04 | 0.00 | 0.00 | 0.00 |
| 12. కంటింజెన్సీ ఫండ్ | -0.22 | 0.00 | 0.00 | 0.00 |
| డి. మొత్తం వసూళ్లు | 2,72,322.21 | 3,22,359.33 | 3,00,534.67 | 3,32,205.34 |
| ఇ. రెవెన్యూ వ్యయం | 2,27,960.96 | 2,51,162.50 | 2,38,021.89 | 2,56,142.64 |
| 13.ఇందులో వడ్డీ చెల్లింపులు | 32,967.13 | 34,998.12 | 37,233.27 | 37,280.55 |
| ఎఫ్. మూలధన వ్యయం | 16,141.28 | 40,635.72 | 33,134.63 | 48,697.71 |
| జి. రుణాలు, అడ్వాన్సులు | 5,032.20 | 6,130.95 | 6,362.93 | 5,217.67 |
| హెచ్.మూలధన చెల్లింపులు | 23,151.65 | 24,430.16 | 23,015.22 | 22,147.32 |
| ఐ. మొత్తం వ్యయం | 2,72,286.08 | 3,22,359.34 | 3,00,534.67 | 3,32,205.34 |
| జే. ముగింపు నిల్వ | -31.03 | -67.17 | -31.03 | -31.03 |
| కె. రెవెన్యూలోటు (బి-ఇ) | -60,285.15 | -33,185.97 | -41,118.36 | -22,002.50 |
| ఎల్.ద్రవ్యలోటు | -81,362.44 | -79,926.90 | -80,567.47 | -75,868.09 |
| ఎం. ప్రాథమిక లోటు | -48,395.31 | -44,928.78 | -43,334.20 | -38,587.54 |

**బడ్జెట్ ముఖ్యాంశాలు...**

- రెవెన్యూ వ్యయం రూ. 2,56,143 కోట్లు
- మూలధన వ్యయం రూ. 53,915 కోట్లు
- రెవెన్యూ లోటు రూ. 22,002 కోట్లు
- ద్రవ్య లోటు రూ. 75,868 కోట్లు

**రూపాయి రాక .....**

- పన్నుల ద్వారా ఆదాయం - 38 శాతం
- పన్నేతర ఆదాయం - 3 శాతం
- బహిరంగ మార్కెట్ రుణాలు - 30 శాతం
- కేంద్ర పన్నుల్లో వాటా - 19 శాతం
- గ్రాంట్ ఇన్ ఎయిడ్ - 10 శాతం

**రూపాయి పోక**

- సంక్షేమం - 17 శాతం
- విద్య - 11 శాతం
- ఆర్థికం - 8 శాతం
- పంచయతీరాజ్, గ్రామీణాభివృద్ధి - 7 శాతం
- వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమం - 6 శాతం
- జలవనరులు - 6 శాతం
- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్- 4 శాతం
- విద్యుత్ రంగం - 4 శాతం
- వ్యవసాయం, అనుబంధ రంగాలు - 4 శాతం
- ఇతరాలు (హోం, R&B, పరిశ్రమలు) - 15 శాతం
- వడ్డీలు, రుణాల చెల్లింపులు -- 18 శాతం

**బడ్జెట్ ప్రవేశపెట్టిన వారి వివరాలు**

- అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టింది - ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్
- శాసనమండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టింది - హోం మంత్రి అనిత.
- అసెంబ్లీలో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టింది - వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు
- శాసనమండలిలో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టింది - రెవిన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్.

NET, SET, J.L.,DL

# Some Important Lines of Famous Poems in British Literature

English Literature

## Some Important Lines of Famous Poems in British Literature ... OPENING LINES

| Author | Work | Opening Lines |
|---|---|---|
| John Milton | Paradise Lost | "Of man's first disobedience, and the fruit of that forbidden tree whose mortal taste brought death into the world, and all our woe. With the loss of Eden,till one greater man restore us, and regain the blissful seat." Andrew marvell To his Coy MistressHad we but world enough and time, this coyness, lady, were no crime. We would sit down, and think which way to walk, and pass our long love's day. |
| John Wryden | Absalom and Achitophel | In pious times, ere priest-craft did begin. Before polygamy was made a sin; when man, on many, multiplied his kind, ere one to one was cursedly confind: when nature prompted, and no law denied promiscuous use of concubine and bride; then, Israel's own heart, his vigorous warmth did variously impart to wives and slaves: and, wide as his command, scatter'd his maker's image through the land. |
| John Dryden | Mac Flecknoc | All human things are subject to decay, and when fate summons, monarchs must obey. This Flecknoe found, who like Augustus, young, was call'd to empire, and had govern'd long; in prose and verse was found without dispute. |
| Oliver Goldsmith | When lovely Women stoops to Folly | "When lovely woman stoops to folly and finds too late that men betray, what charm can soothe her melancholy, what art can wash her guilt away?" |
| William Blake | The Sick Rose | "O Rose thou art sick. The invisible worm, that flies in the night in the howling storm: has found out thy bed of crimson joy; and his dark secret love does thy life destroy." |
| William Wordsworth | Immortality | "There was a time when meadow, grove, and stream, The earth, and every common sight, to me did seem Apparell'd in celestial light, The glory And the freshness of a dream." |
| | The World is too much with us (Petrarchan sonnet) | "The world is too much with us; late and soon, getting and spending, we lay waste our powers;........little we see in nature that is ours we have given our hearts away a sordid boon!" |
| | The Solitary Reaper | "Behold her, single in the field, yon solitary Highland lass! Reaping and singing by herself; stop here, or gently pass!" |
| | Daffodils | "I wandered lonely as a cloud that floats on high o'er vales and hills, when all at once I saw a crowd, a host, of golden daffodils;" |
| Alexander Pope | An Essay on Criticism | "Tis hard to say, if greater want of skill appear in writing or in judging ill; but, of the two, less dangerous is th' offence to tire our patience, than mislead our sense." |
| | Ode on Solitude | "Happy the new whose wish and care a few paternal acres bound, content to breathe his native air in his own ground." |
| | An Epistle to Dr Arbuthnot | "Shut, shut the door, good John! fatigued I said, tie up the knocker, say I'm dead." |
| | The Rape of the cock | "What dire offence from amorous causes springs, what mighty contests rise from trivial things, I sing this verse to Caryll, Muse! is due: This, ev'n Belinda may vouchsafe to view; slight is the subject, but not so the praise, if she inspire, and he approve my lays." |
| Thomas Gray | Elegy written in a country church yard | "The curfew tolls the knell of parting day. |
| | The Tyger | "Tyger Tyger, burning bright, in the forests of the night; what immortal hand or eye, could frame thy fearful symmetry" |
| | A poison Tree | "I was angry with my friend; I told my wrath, my wrath did end. I was angry with my foe: I told it not, my wrath did grow." |
| William Wordsworth | The Rainbow | "My heart leaps up when I behold a rainbow in the sky. |
| | To the Skylark | Ethereal minstrel! pilgrim of the sky! |
| | The tables Turned | "Up! up! my friend, and quit your books; or surely you'll grow double: up! up! my friend, and clear your looks; why all this toil and trouble?" |
| ST Coleridge | The rime of the Accient mariner | It is an ancient mariner, and he stoppeth one of three. 'By thy long grey beard and glittering eye, now wherefore stopp'st thou me? |
| Lord Byron | Don Juan | "I want a hero: an uncommon want." |
| PB Shelley | To a Skylark | "Hail to thee, blithe spirit! Bird thou never wert, that from heaven, or near it, pourest thy full heart in profuse strains of unpremeditated art." |
| | To the men of England | "Men of England, wherefore plough for the lords who lay yelow? wherefore weave with toil and care the rich robes your tyrants wear?" |
| TS Eliot | The love song of T Alfred Prufrock | Let us go then, you and I, When the evening is spread out against the sky Like a palient etherized upon a table. |
| | East Coker (Four Quarlets) | In my begining in my end |
| | The Wasle land, The burial of the dead | April is the cruellest month, breeding Lilacs oul of the dead land, mixing memory and desire, stirring Dull rools with spring rain. |



Chandra Sekhar
Content Writer,
Warangal.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

❍ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రీసెర్చ్ (ఐజిసిఎఆర్) డైరెక్టర్‌గా ఎవరు నియమితులైనారు? - డా. శ్రీకుమార్ జి.పిళ్లై

❍రాష్ట్ర ఉద్యోగుల కోసం 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేసిన తొలి రాష్ట్రంగా ఏది నిలిచింది? - అస్సాం.

❍పురాతన భారతీయ సముద్ర వారసత్వాన్ని పరిరక్షించడానికి పోర్బందర్ నుండి మస్కట్ వరకు ప్రయాణించిన మరియు స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన సాంప్రదాయ సెయిలింగ్ వెస్సెల్ (కుట్టిన నౌక) ఏది? - ఐఎన్ఎస్‌వి కౌండిన్య (ఇది యుద్ధనౌక కాదు)

❍ఇటీవల పురావస్తు శాస్త్రవేత్తలు 2000 సంవత్సరాల నాటి కుషానుల రాజు వాసుదేవ కాలానికి చెందిన నాణేలు మరియు అలంకార రాళ్ళను యునెస్కో జాబితాలో ఉన్న ఏ ప్రదేశం దగ్గర కనుగొన్నారు? - తక్షశిల

❍సముద్ర జల డిశాలినేషన్ సిస్టమ్ (స్వదేశ్) అనే పోర్టబుల్ డీశాలినేషన్ పరికరాన్ని ఏ సంస్థ అభివృద్ధి చేసింది? - డిఆర్‌డిఓ

❍జనవరి 2026లో ప్రాంతీయ ఏఐ ఇంపాక్ట్ కాన్ఫరెన్స్‌ను ఏ రాష్ట్రం నిర్వహించింది? - రాజస్థాన్

❍దృష్టి లోపం ఉన్నవారికోసం ప్రత్యేకంగా బ్రెయిలీ లైబ్రరీని ప్రారంభించిన భారతదేశపు తొలి రాష్ట్రం ఏది? - ఉత్తరప్రదేశ్ (లక్నోలో)

❍ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కర్ణాటక తీరంలో ఏ జలాంతర్గామిలో ప్రయాణించారు? - ఐఎన్ఎస్ వాఘ్‌షీర్. (ఇప్పటి వరకు ఇద్దరు రాష్ట్రపతులు ఈ జలాంతర్గామిలో ప్రయాణించారు. అబ్దుల్‌కలాం ఐఎన్ఎస్ సింధూ రక్షక్‌లో)

❍సైబర్ నేరాలను అరికట్టే లక్ష్యంతో మరియు సైబర్ క్రైమ్ బాధితులు ఇంటినుండే ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసుకోవటానికి వీలు కల్పిస్తూ సి-మిత్ర అనే వర్చ్యువల్ హెల్ప్ డెస్క్‌ను ఏ రాష్ట్రం ప్రారంభించింది? - తెలంగాణ

❍బల్గేరియా తమ జాతీయ కరెన్సీగా యురోను గుర్తించింది. అయితే ఇప్పటివరకు 'యురో'ను తమ జాతీయ కరెన్సీగా గుర్తించిన దేశాలెన్ని? - 21

❍విద్యార్థుల రోజువారీ కార్యకలాపాల్లో వార్తాపత్రికల పఠనాన్ని తప్పనిసరి చేయాలని ఏ రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల ఆదేశించాయి? - ఉత్తరప్రదేశ్, రాజస్థాన్

❍ఏఐ, రోబో టెక్నాలజీ మరియు మెషిన్ లెర్నింగ్ వంటి డీప్ టెక్‌లను అభివృద్ధి చేసే లక్ష్యంతో భారతదేశపు మొట్టమొదటి డీప్‌టెక్ స్టార్టప్ పాలసీని ప్రారంభించిన రాష్ట్రం ఏది? తమిళనాడు

❍ఏఐ సాంకేతిక వినియోగించుకునే ప్రభుత్వ ఆసుపత్రి దేశంలో తొలిసారిగా ఎక్కడ ప్రారంభమైనది? -గ్రేటర్ నోయిడాలో

❍దేశంలో తొలిసారి రాత్రివేళల్లో సఫారీని ఎక్కడ ప్రవేశపెట్టనున్నారు? - లక్నోలో (కుక్రైల్ అటవీ ప్రాంతంలో)

❍పెట్రోలియంకి ప్రత్యామ్నాయం అయిన బిట్యుమెన్‌ని వినియోగించి రహదార్లు నిర్మిస్తే పర్యావరణ అనుకూలంగా ఉంటాయని, రహదారి నిర్మాణానికి బయో-బిట్యుమెన్‌ని వాణిజ్య పద్ధతిలో ఏ దేశం ఉత్పత్తి చేయనుంది? - భారత్ (తొలిదేశం)

❍అగ్నిసరస్సులో వికసించిన కమలం ద్రౌపది ముర్ము అనే పుస్తకాన్ని రచించింది ఎవరు? - యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

❍4-14 సంవత్సరాల వయసున్న పిల్లలకు విలువ ఆధారిత విద్యకోసం సంస్కారశాల కార్యక్రమం ఏ రాష్ట్రంలో ప్రారంభించారు? - అస్సాం

❍అటామిక్ ఎనర్జీ రెగ్యులరీ బోర్డు (ఎఇఆర్‌బి) ఛైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులైనారు? - ఎ.కె. బాలసుబ్రమణ్యన్

❍ఇరుదేశాల మధ్య న్యాయ సహకారం, సామర్థ్య నిర్మాణం మరియు నాలెడ్జ్ షేరింగ్‌ను బలోపేతం చేయడం లక్ష్యంగా భారత సుప్రీంకోర్టు యువ న్యాయ నిపుణుల మార్పిడి కోసం ఏ దేశంతో ఇటీవల అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది? - భూటాన్

❍నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ విడుదల చేసిన డేటా ప్రకారం 2025లో భారత్‌లో ఎన్ని పులులు మరణించాయి? - 166 (2024లో 126)

❍1992లో టైగర్ సెన్సస్ జాబితా నుండి స్థానం కోల్పోయి, ఇటీవల ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ 2026లో చోటు దక్కించుకున్న రాష్ట్రం ఏది? - గుజరాత్

❍ఇప్పటివరకు రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత అయిన ఓ క్రీడాకారిణి బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (బిడబ్ల్యుఎఫ్) అథ్లెట్ల కమిషన్ ఛైర్ పర్సన్‌గా (2026-29) ఎన్నికైంది. ఆమె ఎవరు? - పి.వి. సింధు

❍సూరత్ 70 లక్షలకు పైగా జనాభాతో భారతదేశంలో మొట్టమొదటి మురికివాడ రహిత నగరంగా




అవతరించనుంది. కాగా ప్రస్తుతం 10 లక్షల జనాభాతో భారతదేశంలో మొట్టమొదటి మురికివాడ రహిత నగరంగా నిలిచిన నగరం ఏది? - ఛండీఘడ్

❍భారతదేశంలో మొట్టమొదటి హైడ్రోజన్‌తో నడిచే రైలు ఇటీవల ఏ రాష్ట్రంలో ప్రారంభించబడినది? - హర్యానా

❍భారతదేశం ఏ దేశ జాతీయులు (లేదా) వ్యాపార నిపుణుల కోసం కొత్త ఇ-ప్రొడక్షన్ ఇన్వెస్ట్‌మెంట్ బిజినెస్ వీసా (ఇబి-4)ను ప్రవేశపెట్టింది? - చైనా

❍రక్షణ దళాలు వినియోగించే ఆయుధాలు, తుపాకుల రేంజ్‌ను ...అదనపు సాంకేతికతను ఏ సంస్థ రూపొందించింది? - ఐఐటి మద్రాసు, రామ్‌జెట్

❍2వ ఖేలో ఇండియా బీచ్ గేమ్స్‌కి జనవరి 5-10 తేదీల్లో ఆతిథ్యం ఇస్తున్న రాష్ట్రం / యుటి తెల్పండి? - దాద్రానగర్ & హవేలి & డామన్ డయ్యు

❍రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌విఎన్ఎల్) నూతన ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టినది ఎవరు? - సలీమ్ అహ్మద్

❍ఈ ఏడాది (2026)లో భారత వృద్ధి రేటు ఎంత శాతంగా నమోదు కావొచ్చని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది? -6.6%

❍బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలు, భద్రత & నాణ్యతపై అవగాహన కల్పించడం ద్వారా మహిళలకు సాధికారత కల్పించడానికి ఒక కొత్త పథకాన్ని ప్రారంభించింది. అది ఏది? - స్టాండర్డ్స్ హెల్ప్ ఇన్స్పైర్ & నేచర్ ఎమ్‌పవర్డ్ ఉమెన్ (షైన్)

❍భారత సంతతికి చెందిన ఎవరికి బ్రిటీష్ రాయల్ ఆస్ట్రానమికల్ సొసైటి స్వర్ణ పతకాన్ని ప్రదానం చేసింది? - అమెరికన్ ఖగోళ శాస్త్రవేత్త శ్రీనివాస్ కులకర్ణికి

❍ఇటీవల ఎవరికి జపాన్ సంప్రదాయ యుద్ధ కళల్లో అత్యంత గౌరవనీయ సంస్థల్లో ఒకటైన సోగో బుడో కన్రికై నుండి ఫిఫ్త్ డాన్ పురస్కారం లభించింది? - ఎ.పి. డిప్యూటీ సి.ఎమ్. పవన్‌కళ్యాణ్

❍భారతీయ తెలుగు సంప్రదాయ, శాస్త్రీయ నృత్యరీతుల పరిరక్షణ కోసం ఏ విశ్వ విద్యాలయం ఢిల్లీలో రసఝరి పేరిట జనవరి 3,4 తేదీల్లో నృత్యోత్సవాలు నిర్వహించారు? - సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం

❍రైల్వేల విద్యుదీకరణలో ప్రపంచంలో ఏ దేశం అగ్రస్థానంలో నిలిచింది? - భారత్ (99.2% బ్రాడ్ గేజ్ రైల్వే రైళ్ళను విద్యుదీకరించారు)

❍ప్రవాస భారతీయుల అభివృద్ధి, భారతీయ సాంస్కృతిక పునరుజ్జీవనానికి అందిస్తున్న విశిష్ట సేవలకు గాను ఏ తెలంగాణ మహిళకి ఖతార్‌లో భారతీయ దౌత్య కార్యాలయం నారీశక్తి పురస్కారం లభించింది? - అబ్బగౌని నందిని

❍జనవరి 2026లో గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలోని నిర్లక్ష్యం చేయబడిన అంశాలను హైలైట్ చేసే ఒక పుస్తకం యొక్క రెండవ ఎడిషన్ ఆవిష్కరించారు. అయితే ఆ పుస్తకం ఏది? - హిస్టరీ దట్ ఇండియా ఇగ్నోర్డ్

❍తెలంగాణకు చెందిన బాక్సర్లు నిఖత్, జరీన్, మహ్మద్, హుసాముద్దీన్ జాతీయ సీనియర్ బాక్సింగ్ టోర్నీలో విజయం సాధించారు. జనవరి 10న జరిగిన మహిళల 51 కిలోల విభాగం ఫైనల్లో నిఖత్ ఎవరిని ఓడించింది? - ప్రపంచ మాజీ ఛాంపియన్ నీతుని

❍డ్రోన్ టెక్నాలజీ ద్వారా యుద్ధ సామర్థ్యాలను పెంచేందుకు ఇండియన్ ఆర్మీ ఇటీవల ప్రకటించిన ఆధునిక యుద్ధ దళం పేరు ఏమిటి? - భైరవ్

❍స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (ఎస్ఎమ్ఎ) చికిత్సకు ఉపయోగించే ఇట్‌విస్మా అనే జీన్ థెరపీని ప్రపంచంలో తొలిసారిగా నిర్వహించిన హాస్పిటల్ ఏది? - షేక్ ఖలీఫా మెడికల్ సిటీ, అబుదాబి

❍70కి పైగా దేశాల నుండి 10వేల మందికి పైగా అథ్లెట్లు హాజరయ్యే వరల్డ్ పోలీస్ & ఫైర్ గేమ్స్‌కి 2029లో ఆతిథ్యమిచ్చే నగరం ఏది? - భారత్

❍2026లో జరిగిన భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరయినవారు ఎవరు? - యురోపియన్ కౌన్సిల్ అధ్యక్షులు అంటోనియో కోస్టా, యురోపియన్ కమిషన్ అధ్యక్షులు ఉర్సులా వాన్ డెర్ లెయన్

❍ఇటీవల వార్తల్లో కనిపించిన మెంకిస్ వ్యాధి ప్రధానంగా ఏ సూక్ష్మ పోషకం యొక్క జీవక్రియ లోపాలతో సంబంధం కలిగి ఉంటుంది? - రాగి

❍జాతీయ ఒలంపిక్ విద్య మరియు అభివృద్ధి కార్యక్రమం (ఎన్ఓఇడిపి)ను ప్రారంభించిన సంస్థ ఏది? - ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్

❍ఇటీవల కేరళలోని అరాళం వన్యప్రాణుల అభయారణ్యం పేరును ఏ విధంగా మార్పు చేసారు? - అరాళం సీతాకోకచిలుక అభయారణ్యం.

❍లింగ సమానత్వ శాంతి పరిరక్షణకుగాను యుఎన్ సెక్రటరీ జనరల్ అవార్డు 2025ను అందుకున్న భారతీయ ఆర్మీ అధికారి ఎవరు? - మేజర్ స్వాతి శాంత కుమార్.

❍ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబిఎ) బ్యాంకింగ్ టెక్నాలజీ అవార్డులలో బెస్ట్ ఫిన్ టెక్ & డిపిఐ అడాప్షన్ అవార్డు గెల్చుకున్న బ్యాంక్ ఏది? - కర్ణాటక బ్యాంక్

❍ఆపరేషన్ హాక్ ఐ స్ట్రైక్ పేరుతో అమెరికా ఏ దేశంపై దాడిని నిర్వహించింది? - సిరియా

❍చెన్నైకి చెందిన వర్క్‌ప్లేస్ ఇంక్లూజివ్ సంస్థ 'అవతార్' అధ్యయనం ప్రకారం 2025లో భారతదేశంలో మహిళలకు ఉత్తమ నగరంగా ఏది నిలిచింది? - బెంగళూరు

❍ప్రజలకు న్యాయ సాయాన్ని అందించేందుకు కేంద్రప్రభుత్వం ప్రత్యేక సేవలను ప్రారంభించింది. వాట్సప్ ద్వారా ఉచిత న్యాయ సలహాలు అందించే ఈ సర్వీస్ పేరేంటి? న్యాయ సేతు (7217711814)

❍ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో జిడిపి వృద్ధి 7.4%, వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27)లో 7% నమోదు కావొచ్చని అంచనా వేసింది ఎవరు? - ఫిచ్ గ్రూప్ కంపెనీ బిఎమ్ఐ

❍ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు రూపొందించిన ఎన్ని వంగడాలు జాతీయ స్థాయిలో ఇటీవల విడుదల అయ్యాయి? - 4

❍ఉస్మానియా ప్రభుత్వాసుపత్రిలో తొలిసారి ప్లాస్టిక్ సర్జరీ విభాగాన్ని ఏర్పాటు చేసి, ఎంతోమందికి వైద్య సేవలు అందించిన వైద్యుడు ఇటీవల మరణించారు. అతనెవరు? - డా. డిఎల్ఎన్ ప్రసాద్

❍ఇటీవల మరణించిన సురేష్ కల్మాడీ ఏ సం.లో భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షుడిగా పనిచేసారు? - 1996-2011

❍కర్ణాటకలో ఎక్కువకాలం సిఎమ్‌గా పనిచేసిన వ్యక్తిగా ఇటీవల సిద్ధారామయ్య రికార్డు సృష్టించారు. అయితే ఇతను ఏ సం.లో తొలిసారిగా సిఎమ్ అయ్యారు? - 2013

❍గంధపు రంగు చిరుతను ఇటీవల ఏ రాష్ట్రంలో గుర్తించారు? - కర్ణాటక


❍వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా బలగాలు అరెస్టు చేసిన నేపథ్యంలో ఆ దేశపు వైస్ ప్రెసిడెంట్ తాత్కాలిక అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టారు. ఆమె ఎవరు? డెల్సీ రోడ్రిగ్స్

❍కొత్త రెల్లుజాతి పాము (కలమారియా మిజోర మెన్సిస్)ను ఇటీవల ఎక్కడ గుర్తించారు? - మిజోరాం

❍సముద్రంలో ఏర్పడే కాలుష్యం, ఆయిల్ లీకులు, అగ్నిప్రమాదాల వంటి అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన తొలి పొల్యూషన్ కంట్రోలు వెజిల్ రక్షణ మంత్రి ఈనెల 05న లాంచ్ చేసారు. అయితే దీనిని ఏ సంస్థ తయారు చేసింది? గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్

❍వందే భారత్ స్లీపర్ రైలు తొలిసారి ఏయే ప్రాంతాల మధ్య 2026 జనవరి 17నుండి అందుబాటులో వచ్చింది? గౌహతి-కోల్‌కత్తా

❍లైట్నింగ్ కిడ్ పుస్తక రచయిత -విశ్వనాథన్ ఆనంద్



ప్రవీణ్ కుమార్, కంటెంట్ రైటర్

APPSC,TGPSC UPSC CIVIL SERVICES EXAMS

# నల్లధనం (Black Money)

గ్రామీణాభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించే ప్రతి రూపాయిలో కేవలం 15 పైసలు మాత్రమే లక్షితవర్గాలకు చేరుతున్నదని ప్రముఖులు పేర్కొనడాన్ని బట్టి మిగతా సొమ్ము ఏమవుతోందన్న ప్రశ్న నల్ల ధనం (నల్ల ఆర్థిక రంగం) వైపే వేలు చూపుతోంది. 2జిస్పెక్ట్రమ్, ఆదర్శ హౌసింగ్ కుంభ కోణాలు, స్విస్బ్యాంకుల్లో భారీఎత్తున మనదేశానికి చెందిన ధనం ఉన్నట్లు వికీలిక్స్ పేర్కొన్న ప్రకటనలు జాతీయస్థాయిలో చర్చనీయాంశంగా మారాయి.

1950ల వరకు కూడా, దేశంలో నల్లధనం దేశ స్థూల జాతీయోత్పత్తిలో 3% ఉండేదని, 1960ల చివరి నాటికి అది 7%, 1981 నాటికి 20%, 1990 నాటికి 35%, 2000 నాటికి అది దేశ జి.డి.పిలో దాదాపు 50% శాతానికి పెరిగిపోయిందని అంచనా. నల్లధనం కారణంగా ప్రత్యక్షపన్నుల్లో ప్రభుత్వానికి వస్తున్న నష్టం కనీసం రూ.2 లక్షల కోట్లవరకు ఉండవచ్చన్న అభిప్రాయం ఉంది. దేశం ఎదుర్కొంటున్న విత్తలోటు, అప్పులభారం, ఆ అప్పులపై వడ్డీభారం, ఇవన్నీ కూడా పన్ను రాబడి తగ్గిపోయిన ఫలితాలే. ఇంతటి భారీ మొత్తం అనధికారికంగా, లెక్కకు రాకుండా ఉండిపోవడంతో మన ప్రణాళికలన్నీ అరకొరగానే ఉండిపోతున్నాయి.

దేశంలో నల్లధనం 'తెలుపు ఆర్థికవ్యవస్థ'కు సమాంతరంగా దాదాపు అంతే స్థాయిలో వెళ్లూనుకుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రధానంగా ఈనల్లధనమనేది కేవలం ఆర్థికరంగానికి సంబంధించిన వ్యవహారమేకాదు. ఇదిరాజకీయ, సామాజిక అంశాలతో బలంగా పెనవేసుకు పోయింది. తీవ్రవాదంతో, నేరసామ్రాజ్యంతో, రాజకీయ నాయకులతో, అక్రమార్జన పరులతో, కుంభకోణాలతో అధికారులతో, ప్రజా ఆస్తులను కొల్లగొట్టె వారితో బలంగా ముడిపడిన నల్లధనం సమస్య ప్రజాస్వామ్యపునాదులనే కుదిపేస్తున్నది.

**నల్లధనం ప్రభావం:**

1. స్థలాలు, ఇళ్ల కొనుగోళ్ల నుండి ప్రతిపనీ లోనూ అధికంగా చెల్లించుకోవల్సి వస్తుంది. స్తిరాస్థిరేట్లు పెరిగిపోవటం, ధరలునానాటికీ పైకి పాకుతుండటం నల్లధనం ఫలితమే.
2. స్కూళ్లలో, ప్రభుత్వకార్యాలయాల్లో వసూళ్లు మొదలైన వన్నీ నల్లఆర్థికరంగంలో కీలకపాత్ర పోషిస్తున్నవే. బిల్డర్లు, బ్రోకర్లు, డెవలపర్లు, కల్తీసరుకులు అమ్మే వ్యాపారవేత్తలు నలుపు ఆర్థిక రంగానికి మూల స్తంభాలుగా నిలుస్తున్నారు.
3. ఒకవైపు చట్టాలను కాలరాస్తూ నేరాలు పెరుగుతుండటం, మరోవైపు నల్లఆర్థికరంగం విస్తరిస్తుండటం, ఈ రెండూ కూడా ఒకదానితో ఒకటి ముడిపడినవే. నేరాలు పెరుగుతుండటం, ప్రజల్లో దోపిడీకి గురవుతున్నామన్న భావన పెరుగు తుండటం, తీవ్రవాదం ఇవన్నీ కూడా నల్ల ఆర్థిక రంగానికి ఊతమిచ్చేవే.
4. ప్రభుత్వాలు ప్రాథమిక విద్య, వైద్యం, బడుగులకు ఇళ్ళు వంటి సంక్షేమ కార్యక్రమాల కోసం నిధులు లేక అంతర్జాతీయ సంస్థలనుంచి అప్పులు తెస్తుంటుంది. మరోవైపు దేశసంపద భారీఎత్తున, 'నలుపు' అవతారంలో అక్రమమార్గాల్లో భూములు, బంగారం, విదేశీ ఖాతాల వంటివాటి రూపంలో ఉంటున్నాయి.
5. దేశంలో నలుపు ఆర్థికరంగం విస్తరిస్తున్న కొద్దీ కుంభ కోణాలు,అక్రమార్జనలు పెరుగుతున్నాయి. ఫలితంగా ప్రభుత్వం, ప్రభుత్వరంగం మీదప్రజల్లోనమ్మకం సడలిపోయి, ప్రభుత్వరంగానికేవైఫల్యాలు అంటగట్టే పరిస్థితిరావటంలో ఈ నల్లరంగం పాత్ర చాలా ఎక్కువని ఆర్థికవేత్తలు విశ్లేషిస్తున్నారు.
6. నల్లధనం విస్తరిస్తున్నకొద్దీ పన్ను వసూళ్లు తగ్గిపోయి, బడ్జెట్లలో కొరత పెరుగుతున్నది. ఫలితంగానే కేటాయింపుల ప్రకారం ఏదీజరగక ప్రణాళికల ప్రకారం సమయానికి ఏది పూర్తికాక ప్రాజెక్టులు విఫలమవుతున్నాయి. మిగులు అన్నది ఉండదు కాబట్టి ప్రతి దానికీ బడ్జెట్ కేటాయింపులు, రాయితీలమీద ఆధారపడాల్సిన అవసరం తలెత్తుతున్నది. ఈనల్ల ఆర్థిక రంగమే లేకుండా ఉన్నట్లైతే ప్రభుత్వరంగసంస్థల లాభాలరేటు కనీసం 30% ఉండేదన్నది ఆర్థికవేత్తల అంచనా.
7. నల్లధనం వల్ల సామాజికవ్యవస్థలు సడలిపోయి 'ధనవంతుడే బలవంతుడు' అన్నట్లు తయారవుతున్నదన్న విమర్శ కలదు.
8. అంతర్జాతీయంగా సాగే 'అనధికార బ్యాంకింగ్ సేవలు' హావాలకు మూలం ఎన్నారైల వంటివారు తమ దేశంలోకి నిధులు పంపాలనీ, అలాగే ఇక్కడి వారు కొందరుపన్నులు కట్టకుండా దేశంనుండి బయటకు మళ్లించు కోవాలని చూస్తుంటారు. హవాలా వీళ్లిద్దరినీ కలుపుతుంది. దీనివల్ల విదేశీ మారక ద్రవ్యనష్టం, పన్ను నష్టం ఎక్కువగా ఉంటుంది. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, తీవ్రవాదం వంటి వన్నీ దీనితో ముడిపడి పని చేస్తున్నాయి. డబ్బు మళ్లింపే కాదు, బంగారం స్మగ్లింగ్ వంటివి దీనిలో భాగమే. తీవ్రవాదం నుండి ఎన్నికలనిధుల వరకూ ఈనల్లధనం విస్తరిస్తుందన్న విమర్శ కలదు.




**నల్లధనం వెలికితీసే మార్గాలు:**

నల్లధనంపై లోతుగా అధ్యయనం చేసిన జె.ఎన్.ఓ ఆర్థికవేత్త ప్రొ.అరుణ్ కుమార్ వంటి వారి సూచనలు.

1. జీతాలు తక్కువ ఉన్న ఉద్యోగికి జీతం పెంచగానే అవినీతి ఆగిపోతుందను కోవటం భ్రమ. కాబట్టి నల్లలావాదేవీలను 'చట్టవ్యతిరేక' కార్యకలాపంగా పరిగణించటం, కఠినంగా వ్యవహరించటమే ముఖ్యం.
2. వ్యవస్థాపరమైన సంస్కరణలు అనివార్యం. ఈరంగాన్ని నిర్మూలించాలంటే ప్రజాస్వామ్యాన్ని బలపరచాలి. అంటే ఎన్నికల సంస్కరణలు తేవాలి. ప్రభుత్వం ఎన్నికల వ్యయాన్ని భరించటం వల్ల నల్లధనం తగ్గుతుందన్న వాదన ఉంది.
3. స్థిరాస్తి విలువలను, రేట్లను నియంత్రించటం చాలా అవసరం. ఇది ఆర్థికం గానూ, సామాజికంగా కూడా దేశానికి లాభం చేకూర్చే అంశం.
4. సమాచారహక్కుతో రాజకీయ, అధికార, నేర ప్రపంచాల మధ్య బంధాలను విడదీయటం వల్ల నల్ల ధనానికి అడ్డుకట్ట వెయ్యచ్చు.
5. పన్నులను తగ్గించటం ముఖ్యంకాదు కాని పన్ను విధానాన్ని సరళీకరించి, ఆస్తి, ఆదాయాలు రెండింటిమీదా మినహాయింపులేమీ లేకుండా సరళవిధానాలతో పన్నులు విధించటం అవసరం. ఆస్తులన్నింటికీ పన్నులు విధించే విధానంఉంటే బినామీ ఆస్తులు ఆదాయాలు చూపించాలి. తద్వారా నల్లధనం కూడా లెక్క కొస్తుంది. ఆస్తిని దాచిపెట్టలేరు కాబట్టిపన్ను కట్టాల్సిందే. కాబట్టి నల్లధనం, ఆదాయాలు బయట పడుతాయి. స్తబ్దంగా ఉండిపోయిన ఆస్తులన్నీ మార్కెట్లకి వస్తాయి, ఫలితంగా రేట్లూ తగ్గుతాయి. దీనికోసం ప్రత్యక్షపన్నుల విధానాన్ని సంస్కరించాలి.
6. ఆర్థికనేరాల చట్టాలకు పదునుపెట్టి వాటిని క్రిమినల్ నేరాలుగా పరిగణించటం ద్వారా కొంత పారదర్శకత సాధించవచ్చు. వెయ్యి, 500లు వంటి పెద్దనోట్లను నిషేధించటం ద్వారా నల్లధనాన్ని అరికట్టవచ్చన్న వాదన తరుచుగా వినపడేదేగానీ వాస్తవానికి అది నల్లధనాన్ని కొంతవరకు ఆపగలదేమో గానీ ఆమార్గాలను మూసెయ్యలేదన్న అభిప్రాయం కలదు.
7. స్వచ్ఛంద ఆదాయవెల్లడి పథకాలు అక్రమ సంపాదనను సక్రమం చేసుకోవటానికి మార్గమయ్యింది గానీ, భవిష్యత్తో మళ్లీ నల్లధనాన్ని పూర్తిగా నివారించ లేకపోయింది. పైగా నల్లధనాన్ని తెలుపుగా మార్చుకునే అవకాశం ఎలాగో ఉండనేఉందన్న విశ్వాసం కల్పించి ఇది నల్లధనానికి మరింత ఊత మిచ్చి నిజాయితీ పరుల్లో ఇది అసహనానికీ కారణ మైందన్న విమర్శ కలదు.
8. కేవలం లాభాల కోసమే స్థిరాస్థి క్రయవిక్రయాలు జరిపే వారిని నిరుత్సాహ పరిచేలా విధానాలను రూపొందించాలి.

భారీగా పన్నుఎగవేతకు కారణమవుతున్న 'పవం ఆఫ్అటార్నీ' అమ్మకాలను రద్దుచెయ్యాలని సూచించే వారూ ఉన్నారు. క్రయవిక్రయాలు ప్రభుత్వప్రమేయంతో జరిగేలా చూడటం ద్వారా అధికధరలను అరికట్టవచ్చు.

చాలామంది ఆర్థిక స్వేచ్ఛ లేకపోవటం, స్వేచ్ఛావాణిజ్యానికి ఆస్కారం లేకుండా 'లైసెన్స్ రాజ్ వంటివి నడుస్తుండటం, పన్నులు ఎక్కువగా ఉండటం వల్లనే నల్లధనం పెరుగుతోందని భావిస్తుంటారు గానీ, ఆర్థిక సరళీకరణల తర్వాత నియంత్రణలన్నీ ఎత్తివేసిన తర్వాత, నల్లధనం మరింత పెరగటం వాస్తవమనే అభిప్రాయముంది. అదేవిధంగా, పన్నులు అత్యధికంగా ఉండటం వల్లనే నల్లధనం పెరుగుతోందన్న భావన తప్పనే అభిప్రాయం ఆర్థికవేత్తలకు కలదు.

మనదేశం నుండి ప్రతిరోజూ సగటున రూ.240 కోట్ల రూపాయలు అక్రమంగా విదేశాలకు తరలి పోతున్నాయన్న గణాంకాలు విస్మయాన్ని కల్గిస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి ఇప్పటివరకూ కనీసం రూ.21 లక్షలకోట్లు దేశం నుంచి వెలుపలికి తరలించి వేశారని అంతర్జాతీయ నివేదిక ఒకటి అంచనా వేసింది.

దేశం నుండి తరలిపోయిన ఈ మొత్తమంతా కూడా పన్నులు కట్టకుండా ఎగవేసి, లంచాలు-ముడుపులు తీసుకొని, అక్రమాలుచేసి, నేరాలకు పాల్పడి, అవినీతితో ఆర్జించిన మొత్తమేనని వాషింగ్టన్‌కు చెందిన 'గ్లోబల్ఫైనాన్షియల్ ఇంటిగ్రిటీ (GFI) అనే అధ్యయన సంస్థ అభిప్రాయ పడింది. మన దేశం నుంచి సీమాంతరాలకు తరలి పోతున్న అక్రమధనంపై ప్రత్యేకంగా అధ్యయనం చేసిన ఈసంస్థ 'దడ్రైవర్స్ఆఫ్డైనమిక్స్ ఆఫ్ ఇలిసిట్ఫైనాన్షియల్ఫోస్ఫ్రం ఇండియా- 1948-2008' పేరుతో వెలవరించిన నివేదిక మన ఆర్థిక రంగానికి సంబంధించిన విస్మయకర వాస్తవాలను బయటపెట్టింది. ముఖ్యంగా మనదేశంలో ప్రధాన ఆర్థికవ్యవస్థకు సమాంతరంగా దాదాపు ఇంతస్థాయిలో నల్లధనం ఉన్నదని ఈనివేదిక స్పష్టం చేసింది. ముఖ్యంగా దేశంలో సంపన్న, పేదవర్గాల మధ్య అంతరాలు పెరిగిపోతుండటానికి ఈఅక్రమ తరలింపూ ముఖ్య కారణమని నివేదిక రూపకర్తల్లో ఒకరైన ఆర్థికవేత్త దేవ్కార్ వ్యాఖ్యానించటం విశేషం.

దేశానికి స్వతంత్రం వచ్చిన తరువాత, 1948-2008 వరకూ దాదాపు రూ.9.7 లక్షల కోట్ల విలువైన ఆస్తులు, ధనం (213 బిలియన్డాలర్స్) దేశంనుండి అక్రమంగా తరలి పోయాయి. ఇందులో దాదాపు రూ.5.7 లక్షలకోట్లు (125 బిలియన్ డాలర్స్) గత పదేళ్లలోనే తరలిపోయినట్టు నివేదిక అంచనా వేసింది. ఇన్నేళ్లుగా అక్రమంగా తరలి పోయిన ఈమొత్తం నుండి వచ్చే రాబడిని కూడా లెక్కిస్తే, దేశం దాదాపు రూ.21 లక్షలకోట్లు (462 బిలియన్ డాలర్స్) నష్టపోయిందని నివేదిక లెక్కించింది. సాధారణంగా బడ్జెట్లో లోటు, ద్రవ్యోల్బణం వంటి వాటివల్ల ధనందేశందాటి అక్రమంగా తరలిపోతుందని చెబుతుంటారనీ కానీ భారతదేశ విషయంలో, ప్రధానంగావాణిజ్యాన్ని సరళీకరించడం, నియంత్రణలను సడలించడం వల్ల అక్రమసంపాదన అంతా విదేశాలకు తరలించటం ఆరంభమైందని రేమండ్బార్కర్ అనే ఆర్థికనిపుణుడు అభిప్రాయపడ్డాడు. భారత్లో నల్లధనం దేశస్థూలజాతీయోత్పత్తి (జి.డి.పి)లో 50% వరకు ఉంటుందని అంచనాలు పేర్కొంటున్నాయి. ఈ అక్రమ తరలింపుల వల్ల అనేక నష్టాలు ఉన్నాయి. అక్రమ తరలింపువల్ల కేవలం కరెన్సీ నిల్వలు తగ్గిపోవటం పన్ను వసూళ్ల పడిపోవటమే కాదు, పేదలు ఎక్కువగా ఉన్న భారతదేశం ఎన్నోరకాలుగా నష్టపోతున్నది.

అభివృద్ధిచెందిన, చెందుతున్న దేశాలు సమన్వయంతో వ్యవహరించక పోతేనల్లధనం అక్రమ తరలింపులను నియంత్రించటం చాలా కష్టం. అభివృద్ధి చెందుతున్న దేశాలనుంచి ఈ అక్రమ తరలింపులు భారీ ఎత్తున తరలిపోతున్నందున కొన్నికట్టుదిట్టమైన మార్గాలను అనుసరించాలి. అంతర్జాతీయ వాణిజ్యంలో పన్నులను తప్పించుకునేందుకు, తప్పుడు ధరలను నిర్ణయించటాన్ని అడ్డుకోవాలి. బహుళజాతి కంపెనీలు తమ అమ్మకాలు, లాభాలు, తాము చెల్లించిన పన్నులకు సంబంధించిన వివరాలను దేశాల వారీగా, నివేదికలను రూపొందించాలి. వ్యక్తిగత, వ్యాపార ఖాతాలకు సంబందించిన పన్నుల వివరాలను వివిధ దేశాలు ఇచ్చి పుచ్చుకునేలా ఉండాలి. హవాలా వ్యాపారాలకు వ్యతిరేకంగా రూపొందించుకున్న చట్టాలను వివిధదేశాలు సమన్వయంతో అమలు పరిచేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలి.



Dr. P. Harish,
Director
Perfect Academy,
Hyderabad.

డియస్సీ
గ్రూప్-1,గ్రూప్-2
జె.ఎల్.,

# జాగ్రఫీ



**'శ్వేత విప్లవం 2.0'**

- కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ 2024 సెప్టెంబర్ 19న 'శ్వేత విప్లవం 2.0' (White Revolution 2.0)ను ప్రారంభించింది. పాడి పరిశ్రమలో సహకార వ్యవస్థను బలోపేతం చేయడం, మహిళా సాధికారతను పెంపొందించడం మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.

**ఈ పథకానికి సంబంధించిన ముఖ్యాంశాలు ఇక్కడ ఉన్నాయి:**

**పాల సేకరణ లక్ష్యం:**

- రాబోయే ఐదేళ్లలో (2028-29 నాటికి) సహకార సంఘాల ద్వారా పాల సేకరణను ప్రస్తుత స్థాయి నుండి 50 శాతం పెంచడం ప్రభుత్వ లక్ష్యం. అంటే రోజువారీ పాల సేకరణను 660 లక్షల కిలోల నుండి 1,007 లక్షల కిలోలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**నూతన సహకార సంఘాల ఏర్పాటు:**

- దేశవ్యాప్తంగా పాల సేకరణ సదుపాయం లేని గ్రామాల్లో మరియు పంచాయితీల్లో దాదాపు 75,000 కొత్త పాడి సహకార సంఘాలను (DCS) ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

**మహిళా సాధికారత:**


- పాడి పరిశ్రమలో సుమారు 70% మంది మహిళలే పని చేస్తున్నారు. వారిని వ్యవస్థీకృత సహకార రంగం లోకి తీసుకురావడం ద్వారా ఆర్థిక స్వవలంబన కల్పించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

**మౌలిక సదుపాయాల కల్పన:**

- ఇప్పటికే ఉన్న 46,422 సహకార సంఘాలను బలోపేతం చేయడంతో పాటు, పాలను నిల్వ చేసే బల్క్ మిల్క్ కూలర్లు (దీవీజం), ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్లు మరియు టెస్టింగ్ పరికరాలను అందజేస్తారు.

**నిధులు:**

- ఈ కార్యక్రమాన్ని కేంద్ర పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమ శాఖ అమలు చేస్తున్న నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ డెయిరీ డెవలప్‌మెంట్ 2.0 (NPDD 2.0) కింద నిధులు సమకూరుస్తారు.
- దీని ద్వారా పాడి రైతులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా మార్కెట్ సౌకర్యం కల్పించడంతో పాటు, పోషకాహార లోపాన్ని అరికట్టడం మరియు సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది.




**అరేబియా చిరుత దినోత్సవం**

- అరేబియా చిరుత దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 10న జరుపు కుంటారు. అంతరించిపోతున్న అరేబియా చిరుతల సంరక్షణ, వాటి ఆవాసాల పరిరక్షణపై అవగాహన పెంచడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. సౌదీ అరేబియా ప్రభుత్వం ఈ చొరవను ప్రారంభించగా, ఐక్యరాజ్యసమితి దీనిని అంతర్జాతీయ దినోత్సవంగా గుర్తించింది.

**లక్ష్యం:**

- అరేబియా చిరుతల సంఖ్యను పెంచడం మరియు వాటి సహజ ఆవాసాలను కాపాడటం.

**పరిస్థితి:**

- వేట, ఆవాసాల నష్టం కారణంగా ఇవి తీవ్రంగా అంతరించిపోతున్న జాతులు (Critically Endangered).

**నివాసం:**

- ఇవి ప్రధానంగా ఒమన్, యెమెన్, సౌదీ అరేబియాలోని కొన్ని ప్రాంతాలలో కనిపిస్తాయి. అడవిలో 200 కంటే తక్కువగా ఉన్నాయని అంచనా.

**చొరవ:**

- సౌదీ అరేబియాలోని రాయల్ కమిషన్ ఫర్ అల్ ఉలా (RCU) వీటి సంరక్షణ కోసం 20 మిలియన్ల కంటే ఎక్కువ నిధులను కేటాయించింది.

**గుర్తింపు:**

- ఈ చిరుతలు అరేబియా సంస్కృతిలో బలం మరియు స్వేచ్ఛకు చిహ్నాలుగా పరిగణించబడతాయి.
- ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఈ అరుదైన జాతిని భవిష్యత్ తరాల కోసం రక్షించడం.

**"బర్డ్ అట్లాస్"**

- కేరళ, బర్డ్ అట్లాస్‌ను విడుదల చేసిన మొదటి భారతీయ రాష్ట్రం.
- కేరళ తర్వాత సమగ్ర రాష్ట్ర స్థాయి "బర్డ్ అట్లాస్" (Bird Atlas) ను విడుదల చేసిన భారతదేశపు రెండో రాష్ట్రంగా గోవా నిలిచింది.
- 2026 ఫిబ్రవరి 7న 9వ గోవా బర్డ్ ఫెస్టివల్‌లో ఈ అట్లాస్‌ను విడుదల చేశారు. ఈ ప్రాజెక్ట్ పక్షి జాతుల పంపిణీ, సమృద్ధిని పౌర విజ్ఞానశాస్త్రం (citizen science) ద్వారా మ్యాప్ చేస్తుంది.
- గోవా అటవీ శాఖ మంత్రి విశ్వజిత్ పి రాణే, ఫిబ్రవరి 7, 2026 న వాల్పోయ్‌లో విడుదల చేశారు.
- ఇది గోవాలో పక్షుల వైవిధ్యం మరియు వాటి ఆవాసాలపై శాస్త్రీయ అధ్యయనానికి, పరిరక్షణకు సహాయపడుతుంది.

Konkani Nomenclature:

- ఈ పండుగలో "బర్డ్స్ ఆఫ్ గోవా కొంకణి నామకరణం - ఓలాఖ్ సుక్నయాంచి" అనే పుస్తకాన్ని కూడా విడుదల చేశారు.



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ:9849972622




## భారత ఉపరాష్ట్రపతి

- భారతదేశంలో ఉపరాష్ట్రపతి పదవి దేశంలోని రెండవ అత్యున్నత రాజ్యపదవి. అధికార ప్రాధాన్యత క్రమంలో ఆయనకు రాష్ట్రపతి తరువాత స్థానం ఉంటుంది. ఈ పదవి రూపకల్పనలో B. R. Ambedkar వంటి రాజ్యాంగ రూపకర్తల ఆలోచనలు ప్రభావితం చేశాయి; ఇది అమెరికా ఉపరాష్ట్రపతి పదవిని ఆదర్శంగా తీసుకుని రూపొందించబడింది.
- మొట్టమొదటి ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ కాగా ప్రస్తుతం శ్రీ సి. పి. రాధాకృష్ణన్. ఆయన 12 సెప్టెంబర్ 2025 నుండి 15వ ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

**ఎన్నిక**

- ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి మాదిరిగానే, ప్రజలచే ప్రత్యక్షంగా ఎన్నిక చేయబడడు. పరోక్ష ఎన్నిక పద్ధతిలో ఎన్నికవుతాడు. ఆయనను పార్లమెంట్ రెండు సభల సభ్యులతో కూడిన ఎన్నికల మండలి (Electoral College) ఎన్నిక చేస్తుంది.
- రాష్ట్రపతి ఎన్నికల మండలితో పోల్చితే, ఉపరాష్ట్రపతి ఎన్నికల మండలి రెండు విధాలుగా భిన్నంగా ఉంటుంది:

1. ఇది పార్లమెంట్‌లోని ఎన్నికైన మరియు నియమిత (నామినేట్) సభ్యులిద్దరినీ కలిగి ఉంటుంది.(రాష్ట్రపతి ఎన్నికలో మాత్రం కేవలం ఎన్నికైన సభ్యులే ఉంటారు.)
2. ఇందులో రాష్ట్ర శాసనసభల సభ్యులు ఉండరు. (రాష్ట్రపతి ఎన్నికలో రాష్ట్ర శాసనసభల ఎన్నికైన సభ్యులు కూడా పాల్గొంటారు.)

- ఈ తేడా గురించి డా. బి.ఆర్. అంబేద్కర్ ఇలా వ్యాఖ్యానించారు:
  "రాష్ట్రపతి దేశాధ్యక్షుడు. ఆయన అధికారాలు కేంద్రం మరియు రాష్ట్రాల పరిపాలనలపై విస్తరించి ఉంటాయి. అందువల్ల రాష్ట్రపతి ఎన్నికలో రాష్ట్ర శాసనసభల సభ్యులకు కూడా భాగస్వామ్యం అవసరం. కానీ ఉపరాష్ట్రపతి సాధారణ విధులు రాజ్యసభకు అధ్యక్షత వహించడమే. అరుదుగా, తాత్కాలికంగా మాత్రమే ఆయన రాష్ట్రపతి విధులను నిర్వర్తిస్తాడు. కాబట్టి ఉపరాష్ట్రపతి ఎన్నికలో రాష్ట్ర శాసనసభల సభ్యుల భాగస్వామ్యం అవసరం లేదని భావించబడింది."



- అయితే ఎన్నిక విధానం మాత్రం రాష్ట్రపతి ఎన్నికల మాదిరిగానే ఉంటుంది. అనుపాత ప్రతినిధిత్వ పద్ధతిలో, ఏక బదిలీ ఓటు విధానం (Single Transferable Vote) ద్వారా, గోప్య ఓటుతో ఎన్నిక జరుగుతుంది.
- ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన అన్ని వివాదాలను సుప్రీంకోర్టు విచారించి తుది నిర్ణయం ఇస్తుంది.
- ఎన్నికల మండలిలో ఖాళీలు ఉన్నాయనే కారణంతో ఎన్నికను రద్దు చేయలేరు. ఒకవేళ సుప్రీంకోర్టు ఎన్నికను చెల్లనిదిగా ప్రకటించినా, ఆ ప్రకటనకు ముందు ఉపరాష్ట్రపతి చేసిన చర్యలు చెల్లుబాటుగానే ఉంటాయి.

**అర్హతలు**

ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కావాలంటే వ్యక్తి:

1. భారత పౌరుడు అయి ఉండాలి.
2. కనీసం 35 సంవత్సరాలు నిండివుండాలి.
3. రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక కావడానికి అర్హత కలిగి ఉండాలి.
4. కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వం లేదా ఏదైనా స్థానిక సంస్థలో లాభదాయక పదవి చేపట్టకూడదు. అయితే, ప్రస్తుత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, రాష్ట్ర గవర్నర్ లేదా కేంద్ర/రాష్ట్ర మంత్రులు లాభదాయక పదవి కలిగినవారిగా పరిగణించబడరు.

నామినేషన్ పత్రానికి కనీసం 20 మంది ప్రతిపాదకులు, 20 మంది మద్దతుదారులు ఉండాలి. అభ్యర్థి 15,000 భద్రతా డిపాజిట్ జమ చేయాలి.

**ప్రమాణ స్వీకారం**

పదవిలోకి ప్రవేశించే ముందు ఉపరాష్ట్రపతి ప్రమాణం చేస్తాడు. ఆయన:

1. భారత రాజ్యాంగానికి నిజమైన విశ్వాసం, విధేయత కలిగి ఉంటానని,
2. తన విధులను నిబద్ధతతో నిర్వర్తిస్తానని ప్రమాణం చేస్తాడు.

ఈ ప్రమాణాన్ని రాష్ట్రపతి లేదా ఆయన నియమించిన వ్యక్తి నిర్వహిస్తారు.

**పదవి నిబంధనలు**

1. ఉపరాష్ట్రపతి పార్లమెంట్ లేదా రాష్ట్ర శాసనసభ సభ్యుడిగా ఉండకూడదు. ఎన్నికైనట్లయితే,పదవిలో ప్రవేశించిన రోజునే ఆ సభ్యత్వం రద్దవుతుంది.
2. ఇతర లాభదాయక పదవి చేపట్టరాదు.

**పదవీకాలం మరియు ఖాళీలు**

- ఉపరాష్ట్రపతి పదవీకాలం 5 సంవత్సరాలు. రాష్ట్రపతికి రాజీనామా సమర్పించి ఎప్పుడైనా పదవి విడిచిపెట్టవచ్చు.
- రాజ్యసభలో మొత్తం సభ్యుల మెజారిటీతో తీర్మానం ఆమోదించి, లోక్‌సభ సమ్మతితో ఆయనను తొలగించవచ్చు. కనీసం 14 రోజుల ముందస్తు నోటీసు అవసరం. తొలగింపుకు రాజ్యాంగంలో ప్రత్యేక కారణం పేర్కొనబడలేదు.



సత్య ఇర్గదిండ్ల
9177323403

సూర్య



# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**ఫిబ్రవరి 8- ఫిబ్రవరి 14**

- బంగ్లాదేశ్ పార్లమెంటరీ ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ విజయం సాధించింది.లండన్లో 17 ఏళ్లపాటు స్వీయ ప్రవాస జీవితాన్ని గడిపిన తారిఖ్ రహ్మాన్ బంగ్లాదేశ్ కొత్త ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్నారు
- భారతదేశంలోని ఎర్రకోట సమీపంలో జరిగిన దాడిలో పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ ప్రమేయం ఉన్నదని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి కమిటీ నిర్ధారించింది,
- వేగంగా వస్తున్న పోలీసు కారు ఢీకొని మరణించిన భారతీయ విద్యార్థిని జాహ్నవి కందుల కుటుంబానికి 262 కోట్ల పరిహారం లభించింది.
- అమెరికా మమ్ముల్ని టాయిలెట్ పేపర్లా వాడుకున్నదని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఆసిఫ్ అన్నారు. గతంలో అమెరికాతో జతకట్టి తప్పు చేశామని ఆఫ్ఘన్ యుద్ధం సమయంలో తమకు నష్టం భారీగా జరిగిందన్నారు.
- రష్యా ప్రతిపక్ష నాయకుడు అలెక్సీ నావల్నీని ఆ దేశంలోని పుతిన్ ప్రభుత్వం కప్ప విషమిచ్చి చంపిందని యూకే సహా నాలుగు యూరోపియన్ దేశాలు నిర్ధారించాయి.
- రష్యా నుంచి చమురు కొనుగోలును నిలిపివేయడానికి భారత్ కట్టుబడి ఉందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో తెలిపారు.
- తమ దేశ చట్టాలను పాటించనందుకు మెటాకు చెందిన వాట్సాప్ సేవలను బ్లాక్ చేసినట్టు రష్యా ప్రభుత్వ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ చెప్పారు.
- ఈజిప్టోని ఫారోల సమాధుల్లో క్రీ.పూ 1600 నాటికి చెందిన తమిళ శాసనాలు లభ్యమయ్యాయి.
- ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ వారసురాలిగా ఆయన కూతురు కిమ్ జు యే ను ఎంపిక చేశారు.
- మానవుల కన్నా వేగంగా పరుగెత్తే 'రోబో'ను చైనా శాస్త్రవేత్తలు తయారుచేశారు. విశ్వవిఖ్యాత రన్నర్ ఉసేన్ బోల్ట్ పేరును ఈ రోబోకు పెట్టారు.
- జపాన్ పార్లమెంట్ దిగువ సభకు జరిగిన మధ్యంతర ఎన్నికల్లో ప్రధాని తకైచీ నేతృత్వంలోని ఎల్డీపీ (లిబరల్ డెమొక్రటిక్ పార్టీ) ఘన విజయం సాధించింది.
- అమెరికా-కెనడాను కలుపుతూ రూ.57 వేల కోట్లు

## రాష్ట్రీయం

**ఫిబ్రవరి 8 - ఫిబ్రవరి 14**

- బ్రిటిష్ పార్లమెంట్ ఎగువ సభ 'యూకే హౌస్ ఆఫ్ లార్డ్స్'లో లైఫ్ పీర్గా బ్రిటన్లో తెలంగాణ వాసి ఉదయ్ నాగరాజు ప్రమాణం చేశారు.
- ప్రముఖ తెలుగు రచయిత బొగ్గుల శ్రీనివాస్ అనుమానాస్పద రీతిలో మృతి చెందారు. జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజపై ఆయన వ్యాఖ్యానాలను 2012లో తెలంగాణ అధికారిక భాషా సంఘం, సాంస్కృతిక శాఖ ప్రచురించింది. 'పవన్ కల్యాణ్ హఠావో.. పాలిటిక్స్ బచావో' అనే పుస్తకంతో తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయంగా మారారు శ్రీనివాస్.
- రైతును రాజుగా చేయడానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు 'రైతన్నా.. మీకోసం' కార్యక్రమాన్ని ప్రారంభించారు.








- భారత నౌకాదళం నిర్వహించే 'అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష' (ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ - ఐఎఫ్ఆర్), 'మల్టీ లేటరల్ నేవల్ ఎక్సర్‌సైజెస్ (మిలాన్)' విశాఖలో నిర్వహిస్తున్నారు.
- హైదరాబాద్ నుంచి యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ రెండో దశకు కేంద్ర ప్రభుత్వం రూ.600 కోట్లు మంజూరు చేసిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు.

## జాతీయం

**ఫిబ్రవరి 8 - ఫిబ్రవరి 14**

- ప్రధాని నరేంద్ర మోదీ ఈశాన్య రాష్ట్ర పర్యటనలో భాగంగా అస్సాంలో బ్రహ్మపుత్ర నదిపై నిర్మించిన ఆరు లేన్ల వంతెనను, ఒక ఐఐఎంను, ఒక డాటా సెంటర్ను ప్రారంభించారు. డిబ్రూగఢ్-మోరన్ జాతీయ రహదారిపై నిర్మించిన అత్యవసర రహదారిపై ఆయన ప్రయాణించిన విమానం సీ-130జె ల్యాండింగ్ కావడంతో ఈశాన్య భారతంలో తొలి ఎమర్జెన్సీ ల్యాండింగ్ సౌకర్యం (ఈఎల్ఎఫ్) ప్రారంభమైంది.
- అస్సాంలోని బ్రహ్మపుతి నదిపై నిర్మించిన కుమార భాస్కర వర్మ సేతు బ్రిడ్జిని ప్రధాని మోదీ ప్రారంభించారు.
- ఆర్మీ మాజీ చీఫ్ ఎంఎం నరవణే రాసిన అముద్రిత జ్ఞాపకాల పుస్తకం ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీపై వివాదం తలెత్తింది.
- చాట్జీపీటీ, గ్రోక్, జెమినీ, డీప్సీక్ లకు దీటుగా 'భారత్జెన్' పేరిట ఓ స్వదేశీ ఏఐ చాట్బాట్ ప్రారంభిస్తున్నారు.
- దేశంలో మొదటి అండర్ వాటర్ రోడ్ కం రైల్ టన్నెల్ ప్రాజెక్టుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అసోంలో బ్రహ్మపుత్ర నదిపై గోపూర్-





నుమాలిఘడ్ మధ్య ఈ ప్రాజెక్టు చేపడుతారు.

- ప్రధానమంత్రి కార్యాలయం ఏర్పాటు కోసం నిర్మించిన కొత్త భవనం సేవాతీర్థను పధాని నరేంద్రమోదీ ప్రారంభించారు.
- బెంగాల్‌కుచెందిన ప్రఖ్యాత రోజ్ బ్రీడర్ ఆపరేషన్ సింధూర్ పేరుతో ఓ కొత్త తరహా గులాబీ పువ్వ జాతిని సృష్టించారు.
- ఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యశాల తొలిసారిఆధునిక ముఖ మార్పిడి చికిత్సా విధానాన్ని ప్రారంభించనున్నది.
- 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎలక్టోరల్ ట్రస్ట్ ద్వారా బీజేపీకి రూ. 3,157.65 కోట్లు రాజకీయ విరాళాలుగా అందాయి. మొత్తం రాజకీయ పార్టీలకు అందిన రాజకీయ విరాళాల్లో ఇది 82%.
- దేశంలోనే అత్యంత సంపన్నమైన ముంబై పాలక సంస్థ పీఠాన్ని బీజేపీ, శివసేన కూటమి కైవసం చేసుకుంది. ముంబై మేయర్‌గా బీజేపీ నేత రీతూ తావడే ఎన్నికయ్యారు.
- జాతీయ గేయం వందే మాతరం ఆలాపనపై కేంద్రం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. బంకిం చంద్ర ఛటర్జీ రచించిన ఈ గేయంలోని మొత్తం ఆరు చరణాలను ఇకపై అన్ని ప్రభుత్వ అధికారిక, పాఠశాలల్లో జరిగే కార్యక్రమాల్లో తప్పనిసరిగా ఆలపించాలి. ఇప్పటివరకు ఈ గేయంలోని మొదటి రెండు చరణాలను మాత్రమే ఆలపించే వారు. తర్వాత దుర్గా మాత గొప్పదనాన్ని తెలియజేసే చరణాలను ఆలపించే వారు కారు. వందేమాతర గేయం రచించి 150 ఏండ్లు పూర్తయిన సందర్భంగా ఈ నూతన మార్గదర్శకాలను తీసుకువచ్చారు.
- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు అనుమతి కోరుతూ ప్రతిపక్షాలు నోటీసును సమర్పించాయి.
- చంద్రయాన్-4 మిషన్ కోసం చంద్రుడి దక్షిణ ధృవంలో ల్యాండింగ్ సైట్‌ను ఇస్రో గుర్తించింది.
- ఫ్రాన్స్ నుంచి 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించిన కీలకమైన డిఫెన్స్ డీల్‌కు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.
- 'ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్' విడుదల చేసిన అవినీతిమయ దేశాల జాబితా-2025 లో భారత్ 91వ స్థానంలో నిలిచింది.

---

# విద్య, ఉద్యోగ సమాచారం




**ఇండియన్ నేవీ షార్ట్ సర్వీస్ కమిషన్**

ఇండియన్ నేవీ షార్ట్ సర్వీస్ కమిషన్‌కు నోటిఫికేషన్ విడుదల చేసింది. 2027 జనవరిలో ఎజిమెలా (కేరళ)లో ఈ కోర్సు ప్రారంభం కానుంది. అవివాహి తులైన స్త్రీ, పురుషుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం 260 ఖాళీలు ఉన్నాయి.

పోస్టుల వివరాలు: ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ -76, పైలట్ 25, నేవల్ ఎయిర్ ఆపరేషన్స్ ఆఫీసర్(అబ్జర్వర్) 20, ఎయిర్ కంట్రోలర్ 18, లాజిస్టిక్స్ 10, ఎడ్యుకేషన్ 15, ఇంజనీరింగ్(జనరల్ సర్వీస్) 42, సబ్‌మెరైన్ టెక్ ఇంజనీరింగ్ 8

అర్హత: బీఎస్సీ/బీకామ్, బీఈ/బీటెక్, ఎంఈ/ఎంటెక్, ఎమ్మెస్సీ, ఎంబీఏ, ఎమ్మెస్సీ, సంబంధిత డిసిప్లిన్‌లో పీజీ డిప్లొమా ఉత్తీర్ణులు అర్హులు

ఎంపిక: డిగ్రీలో సాధించిన మార్కులు, ఇంటర్వ్యూ, డాక్యుమెంట్స్ పరిశీలన, మెడికల్ ఎగ్జామ్ ఆధారంగా

దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 24

వెబ్‌సైట్: www.joinindinanavy. gov.in

**ఆర్ఆర్‌బీలో 22,195 పోస్టులు**

రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఆర్ఆర్‌బీ) 22,195 లెవెల్-1 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలోకి వచ్చే సికింద్రాబాద్ జోన్‌లో 1012, ఉత్తరాంధ్ర పరిధిలోని విశాఖ డివిజన్ ఉండే ఈస్ట్ కోస్ట్ రైల్వేలో 803 పోస్టులు ఉన్నాయి.

పోస్టులు: పాయింట్స్‌మన్, అసిస్టెంట్, ట్రాక్ మెయింటెనర్, అసిస్టెంట్ లోకో షెడ్, అసిస్టెంట్ ఆపరేషన్స్ తదితర పోస్టులు ఉన్నాయి.

అర్హత: పదో తరగతి/ ఐటీఐ ఉత్తీర్ణత లేదా ఎన్‌సీవీటీ మంజూరు చేసిన నేషనల్ అప్రెంటిస్ సర్టిఫికెట్

ఎంపిక: కంప్యూటర్ ఆధారిత పరీక్ష, ఫిజికల్ ఎఫిసియెన్సీ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఉంటుంది.




దరఖాస్తుకు ఆఖరు తేదీ: మార్చి 2,2026

వెబ్‌సైట్: https://www.rrbapply.gov.in.

**రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 650 ఉద్యోగాలు..**

భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) దేశవ్యాప్తంగా ఉన్న వివిధ బ్రాంచిలలో అసిస్టెంట్ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 650 పోస్టులను భర్తీ చేస్తారు. హైదరాబాద్‌లో 11 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అభ్యర్థులు ఫిబ్రవరి 16, 2026వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రిలిమినరీ, మెయిన్ రాత పరీక్షల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలంటే ఏదైనా డిగ్రీలో కనీసం 50 శాతం మార్కులతో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు పాస్ మార్కులు ఉంటే సరిపోతుంది. బేసిక్ కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. స్థానిక భాషలో చదవడం, రాయడం, మాట్లాడటం తెలిసి ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి ఫిబ్రవరి 1, 2026 నాటికి 20 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్ల వరకు వయసులో సడలింపు ఉంటుంది. ఈ అర్హతలు కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో మార్చి 8, 2026వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద జనరల్, ఓబీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు రూ.450, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ ఎక్స్ సర్వీస్‌మెన్ అభ్యర్థులు రూ.50 చొప్పున చెల్లించాలి. ప్రిలిమ్స్, మెయిన్ రాత పరీక్షలు, భాషా నైపుణ్య పరీక్ష ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.58,514 జీతంతో పాటు ఇతర అలవెన్స్‌లు అందిస్తారు.

ముఖ్యమైన తేదీలు ..

ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభ తేదీ: ఫిబ్రవరి 16, 2026.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 8, 2026.

ప్రిలిమినరీ రాత పరీక్ష తేదీ: ఏప్రిల్ 11, 2026.

మెయిన్ రాత పరీక్ష తేదీ: జూన్ 7, 2026.

**బీఆర్ఏజీ సెట్-2026**

ఆంధ్రప్రదేశ్‌లోని డా బీఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 5వ తరగతి, ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ బీఆర్ఏజీ సెట్-2026 నోటిఫికేషన్ విడుదలైంది. వీటితోపాటు గురుకులాల్లో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ఉన్న ఖాళీలలో ప్రవేశాలకు కూడా అర్హులైన బాలురు, బాలికల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న బాలబాలికలు 5వ తరగతి ప్రవేశాలకు, ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ దరఖాస్తులు జనవరి 20, 2026వ తేదీ నుంచి మొదలవుతాయి. ఫిబ్రవరి 19, 2026 రాత్రి 11.59 గంటల వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. గురుకులాల్లో ప్రవేశాలకు ఎంట్రన్స్ టెస్ట్‌లో వచ్చిన ర్యాంకు ఆధారంగా సీట్లు కేటాయిస్తారు. వెబ్‌సైట్: https://apgpcet.apcfss.in

**జేఈఈ మెయిన్ సెషన్-1 ఫలితాలు**

జేఈఈ మెయిన్ 2026 తొలి సెషన్ ఫలితాలు విడుదలయ్యాయి. ఎన్టీయే ఫలితాలు అధికారిక వెబ్‌సైట్ http://jeemain.nta.nic.in/ లో అందుబాటులో ఉంచింది. విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ అప్లికేషన్ నెంబర్, పుట్టినతేదీ వివరాలను నమోదు చేసి స్కోర్ తెలుసుకోవచ్చు. దేశ వ్యాప్తంగా మొత్తం 12 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ స్కోరు సాధించారు. వీరిలో ముగ్గురు తెలుగు విద్యార్థులు ఉన్నారు.